పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# పరలోకము దేవుని అందమైన నివాసము

 వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus

దత్తత చేసుకున్న వారు: Sarah S.

అనువాదము చేసినవారు: పూసల రాజు

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2012 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

అటుతరువాత యేసు ఈ భూమిపై నివసించి

పరలోకమును గూర్చి ఆయన శిష్యులతో చెప్పెను.

పరలోకము నా తండ్రి నివాసము అని చెప్పెను.

అక్కడ చాలా ఇళ్లు ఉన్నాయని చెప్పెను.

ఈ ఇళ్ళు చాలా పెద్దవి మరియు

అందమైన నివాసములు. పరలోకము

పెద్దదియు మరియు భూమిపై

ఉన్న నివాసములకన్నా

చాలా అందమైనది.



ఆయన మృత్యుంజయుడు అయిన తరువాత యేసు మీ కొరకు స్థలము సిద్ధపరుచుటకు వెళ్ళుచున్నానని చెప్పి నేను వెళ్ళి స్థలము సిద్ధపరిచిన ఎడల నేను మరలా వచ్చి మిమును కొనిపోవుదును అని పరలోకమునకు ఆరోహణమాయెను. ఆతని శిశ్యులు చూచుచుండగా ఒక మేఘము కమ్ముకుని వారి దృష్టినుండి కొనిపోయెను.



అప్పటినుండి, యేసు మరలా వచ్చి వారిని కొని పోవునను వాగ్దానమును క్రైస్తవులు నమ్మిరి. మీరు అనుకొనని గడియలో హఠాత్తుగా వచ్చెదనని యేసు చెప్పెను. ఆయన రాకడకు ముందు మృతినొందిన క్రైస్తవుల సంగతి ఏమిటి? వారు నిదానముగా యేసుతో ఉండుటకు వెళ్ళిరి అని బైబిలు చెప్పుచున్నది. శరీరమును విడిచిపెట్టుట అనగా ఒక క్రైస్తవునికి ప్రభువుతో ఉండుట అని అర్థము.



ప్రకటన గ్రంథము, బైబిలులోని ఆకరి పుస్తకము పరలోకము ఎంత అందమైనదో తెలియజేస్తున్నది. దేవుని యొక్క నివాసము పరలోకము అని ఒక ప్రత్యేకమైన మార్గములో ఇది చాలా అందమైనదిగా తెలియజేయబడెను. దేవుడు సర్వవ్యాపి కాని ఆయన సింహాసము పరలోకములో ఉన్నది.



పరలోకములో దేవుని దూతలు మరియు ఇతర
పరలోకపు జీవులు దేవునిని ఆరాదిస్తారు.
మరణించిన దేవుని ప్రజలు పరలోకములో
అదేపని చేయుదురు. వారు ప్రత్యేకమైన
కీర్తనలుపాడి దేవునిని ఆరాదించును.



ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమునుతీసికొని దాని ముద్రలను
విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ
రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు
మాటలాడువారిలోను, ప్రతి ప్రజలలోను,
దేవునికొరకు మనుష్యులను
కొన్నావని పాడిరి.



బైబిలు చివరి పేజీలో పరలోకమును “కొత్త ఎరూషలేముగా” వర్ణిస్తున్నది. ఇది బయట చాలా చాలా ఎత్తైన గోడలతో ఉండెను. జాస్ఫెర్ రాయితో గోడ చాలా తేటగా ఉండెను. గొడ యొక్క పునాది బంగారము మరియు విలువైన ముత్యములతో కట్టబడి ఆకర్షణీయమైన రంగులతో మెరిస్తూఉడును. ఒకొక్క పట్టణపు ద్వారము చాలా పెద్ద ముత్యములతో చేయబడి ఉండెను.



ఆ దృడమైన ముత్యపు ద్వారములు ఎన్నడుమూయబడవు. వావ్ పరలోకము లోపల చూద్దాము రండి... పనరలోకము లోపల ఇంకా భహుసుందరముగా ఉండెను. చాలా తేటగా ఉన్న గ్లాసులాగ పటణము స్వచ్ఛమైన బంగారముతొ చేయబడెను. వీదులు కూడా బంగారముతొ
చేయబడెను.



ఒక అందమైన తేటగా జీవజలనది దేవుని యొక్క సింహాసనమునుండి ఊటగాపారుచుండెను ఏద్దైతే మొదట ఏదోను వనములో కనబడునో ఆ జీవ ఫలవృక్షము నదికి ఒక ప్రక్కన ఉండెను. ఇది చాలా ప్రత్యేకమైన చెట్టు అది ఒక్కొక్క మాసములో పన్నెండురకములైన పండ్లు కాయును. మరియు అనేక దేశములలో ప్రజల యొక్క స్వస్థతకు దాని ఆకులు ఇవ్వబడును.



పరలోకమునకు సూర్యుడు కాని లేదా చంద్రుని యొక్క వెలుగా కాని అవసరములేదు. అది దేవుని మహిమచేత అద్భుతమైన వెలుగు నింపబడి ఉండెను అక్కడ ఎన్నడు రాత్రి లేదు.



పరలోకములోపు జంతువులు కూడా వత్యాసమైనవి. అవి శాంతమైన మరియు స్నేహపూర్వకముగా ఉండేవి. తోడెళ్ళు మరియు గొఱ్ఱెలు ఒకే చోట కలిసి గడ్డిమేయును. గభీరమైన సింహము కూడా ఎద్దులాగ గడ్డి మేయును. నా పరిశుద్ధ పర్వతమందంతటను ఏ మృగమును హానిచేయదు నాశనము చేయదు.



మనము చుట్టూ చూసినప్పుడు పరలోకములో మనము కొన్ని సంగతులు పరలోకములోలేనట్లు గమనించెదము. కోపముతో కూడిన మాటలు ఎన్నడు వినిపించవు. స్వార్ధపరులు కాని ఎవరూ పోట్లడువారు కాని ఉండరు. పరలోకములో దొంగలు ఉండరు కాబట్టి తలుపులకు తాళములు ఉండవు. ఆక్కడ ఆబద్దకులును, నరహంతకులును, మాంత్రీకులు కాని దుష్టులు కాని లేరు. పరలోకములో ఏవిదమైన పాపము లేదు.





దేవునితో పరలోకములో కన్నీళ్ళు ఉండవు. ఈ జీవితంలో కొన్ని సార్లు దేవుని యొక్క ప్రజలు గొప్ప విచారముతో కన్నీళ్ళు పెట్టుదురు. కాని పరలోకములో దేవుడు వారి కన్నుల ప్రతి భాష్పబిందువులను తుడుచును.

పరలోకములో మరణము ఇక ఉండదు. అంతేకాక దేవుని ప్రజలు ఆయనతో ఎల్లప్పు ఉందరు. అక్కడ దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను, రోగమైనను, వీడ్కోలైనను, సమాధియైనను ఉండవు. నిత్యము దేవునితో పరలోకములో అందరు ఆనందముగా ఉందురు.



అందరికి మంచి, పరలోకమురాజ్యము అబ్బాయిల కొరకు
మరియు అమ్మాయిల కొరకు (మరియు ఎదిగిన పెద్ద
వారికి కూడా) ఎవరైతే యేసు క్రీస్తును నమ్మి వారి
సొంత రక్షకునిగా అంగీకరించి మరియు ఆయనను
ప్రభువుగా అంగీకరించినవారకి.



పరలోకములో గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథము అని పిలువబడు ఒక గ్రథము ఉన్నది. దానిలో ప్రజలందరి పేర్లు ఉండును. మీకు తెలుసా దానిలోఎవరి పేర్లు వ్రాయబడి ఉన్నయో? ఎవరైతే యేసును నమ్మెదరో వారు పేర్లు మాత్రమే ఉండును.

మీపేరు దానిలో ఉన్నదా?



పరలోకమును గూర్చి బైబిలులోని చివరి మాటలు ఆశ్చర్యకరమైన ఆహ్వానము. “ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను. దప్పిగొనినవానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచ్చితముగా పుచ్చుకొననిమ్ము.”



పరలోకము దేవుని అందమైన నివాసము

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు గ్రథము,

దీనిలో కనబడుతుంది

యోహాను 14; 2 కొరింథీయులు 5;

ప్రకటన 4, 21, 22

“మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది.”

కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైె దేవుని గూర్చి తెలియచేస్తుంది
మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు.

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు,
పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును
సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై
పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని
అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో
మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్గు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు నా పాపముల కొరకు నీవు మనిషిగా
పుట్టి మరణించి మరియు మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమి
ంచుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదెదను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును.
నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయము చేయుము.
ంల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును
నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము! యోహాను 3:16